బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

ఎల్లారెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

సిరికొండ మండలం కొండాపూర్‌లో..

ధర్పల్లి/ సిరికొండ/ఇందల్వాయి, నవంబర్ 6 : బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరుతూ నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ముమ్మర ప్రచారం చేశారు. ధర్పల్లి మండలంలోని హోన్నాజీపేట్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి.. రూరల్‌లో బాజిరెడ్డి గోవర్ధన్ చేపట్టిన అభివృద్ధి పనులు, రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు, మండల కన్వీనర్ పీసు రాజ్‌పాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా..

సిరికొండ మండలం గోప్యాతండాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బాజిరెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. గోప్యాతండాకు చెందిన పలువురు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పొందేండ్ల రమేశ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. సర్పంచ్ రాంచందర్, నాయకులు పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి, గండితండా, రంజిత్‌నాయక్‌తండా గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చిలువేరి దాసు, ఎంపీపీ రమేశ్‌నాయక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఎల్లారెడ్డిపల్లి గ్రామంలోని శివాలయంలో సర్పంచ్ నరేశ్ ఆధ్వర్యంలో రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలవాలని ప్రత్యేక పూజలు చేసి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు శెట్టి బీరీశ్, ప్రధాన కార్యదర్శి పులిశ్రీనివాస్, సొసైటీ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్‌రెడ్డి, రూరల్ ఎస్సీసెల్ కన్వీనర్ పాశంకుమార్, సీనియర్ నాయకులు ఆరెట్టి రఘు, దాసు, సుధాకర్, నాగేశ్, గడ్కోల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ సమక్షంలో పార్టీలో చేరిన మెంట్రాజ్‌పల్లి నాయకులు, గ్రామస్తులు

డిచ్‌పల్లి, నవంబర్ 6 : మండలంలోని మెంట్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన సుమారు 40 మంది బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన శ్రీ కృష్ణ యాదవ యూత్, బీజేపీ కార్యకర్తలు సుమారు 30 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్ గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గొల్లపల్లి సర్పంచ్ గుడాల లింగం, మెంట్రాజ్‌పల్లి ఉపసర్పంచ్ రాజలింగం, వైస్‌చైర్మన్ నవీన్, ఫైజల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

రాంపూర్‌లో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్

డిచ్‌పల్లి, నవంబర్ 6 : మండలంలోని రాంపూర్‌లో బీఆర్ఎస్ గ్రామ శాఖ కార్యాలయాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ వి. గంగాధర్‌గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, పని చేసేవారికే పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దండుగుల సాయిలు, గ్రామశాఖ అధ్యక్షుడు కుమ్మరి గంగాధర్, వీడీసీ చైర్మన్ రాజ్‌కుమార్, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

బాజిరెడ్డి గోవర్ధన్ గెలువాలని పూజలు

నిజామాబాద్ రూరల్, నవంబర్ 6 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలవాలని కోరుతూ మండలంలోని కొత్తపేటకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోస్రాలోని రామాలయంలో సోమవారం పూజలు చేశారు. బాజిరెడ్డి గోవర్ధన్ పేరుపై అర్చన చేయించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎల్లయ్య, సర్పంచ్ బొడిగె లావణ్యా ప్రవీణ్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కంకట్ నవీన్‌గౌడ్, సత్యమొల్ల లక్ష్మీనారాయణగౌడ్, రూరల్‌మండల ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి బండారి స్వామి పాల్గొన్నారు.

రామాలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్‌కే మా మద్దతు

- గన్నారం రజక సంఘ సభ్యుల తీర్మానం

తీర్మాన పత్రాన్ని బీఆర్ఎస్ నాయకులకు అందజేస్తున్న గన్నారం రజక సంఘ సభ్యులు

ఇందల్వాయి, నవంబర్ 6 : మండలంలోని గన్నారం రజక సంఘ సభ్యులు బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ సోమవారం తీర్మానం చేశారు. రాష్ట్రప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టిందని రజక సంఘ సభ్యులు అన్నారు. కారు గుర్తుకే ఓటు వేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. తీర్మాన పత్రాన్ని స్థానిక నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రమేశ్‌నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరి దాసు, నాయకులు తుకారాం, గడ్కోల్ శ్రీనివాస్, బాదావత్ రాజు, రఘు, గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధర్, ఎంపీటీసీ లావణ్యా రవి, రాకేశ్, ఆవుల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఇందల్వాయి మండలంలోని గండితండా, రంజిత్‌నాయక్ తండావాసులు బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలుపుతూ తీర్మానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కుమార్, సీతారాం, మోజీరాం, కిషన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దాసు, మోహన్‌నాయక్, రాజునాయక్, బంజారా సంఘం జిల్లా నాయకులు తుకారాం, పాశంకుమార్, గడ్కోల్ శ్రీనివాస్, రఘు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం

ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, గౌడ సంఘం సభ్యులు

డిచ్‌పల్లి, నవంబర్ 6 : మండలంలోని రాంపూర్ గ్రామంలో ఉన్న ఎల్లమ్మ ఆలయ 4వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్సీ వి.గంగాధర్‌గౌడ్ హాజరై పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దశాగౌడ్, గౌడ సంఘం సభ్యుడు రమేశ్‌గౌడ్, స్వామిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నరేశ్ గౌడ్, రామాగౌడ్, ఏజీగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు దండుగుల సాయిలు పాల్గొన్నారు.

లోక కల్యాణార్థం కార్తీకమాస దీక్ష చేపట్టడం అభినందనీయం

- నాచారం పీఠాధిపతి మధుసుదానంద సరస్వతీ స్వామి

ఆశ్రమంలో పూజలు చేస్తున్న మధుసుదానంద సరస్వతీ స్వామి

నిజామాబాద్ రూరల్, నవంబర్ 6 : లోక కల్యాణార్థం మల్లారం శివారులోని లింగేశ్వర గుట్ట ఆశ్రమ వ్యవస్థాపకులు పిట్ల కృష్ణ మహరాజ్ ప్రతి ఏడాది కార్తీకమాస దీక్ష చేపట్టడం అభినందనీయమని నాచారం పీఠాధిపతి మధుసుదానంద సరస్వతీ స్వామి అన్నారు. సోమవారం పిట్ల కృష్ణ మహరాజ్ కార్తీకమాస దీక్ష చేపట్టిన నేపథ్యంలో ఆశ్రమాన్ని ఆయన సందర్శించారు. అనంతరం భక్తులకు ప్రవచనాలు చేశారు. ప్రతిఒక్కరూ దైవభక్తిని అలవర్చుకొని, సన్మార్గం వైపు నడవాలని సూచించారు. ఈ నెల 26న రాత్రి 12.05 గంటలకు మహరాజ్ స్వామీ దీక్ష విరమణ చేస్తారని ఆశ్రమ కమిటీ సభ్యులు తెలిపారు. 27న ఉదయం 5.15 గంటలకు పిట్ల కృష్ణ మహరాజ్ ఆశ్రమం నుంచి పాదయాత్రగా కందకుర్తిలోని త్రివేణి సంగమానికి చేరుకుంటారని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

విస్తృతంగా వాహనాల తనిఖీ

జక్రాన్‌పల్లిలో వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

ధర్పల్లి/ జక్రాన్‌పల్లి, నవంబర్ 6 : ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల్లో పోలీసులు సోమవారం విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ధర్పల్లి మండలంలోని ఇందల్వాయి మద్దుల్ ఎక్స్‌రోడ్డు వద్ద ఎస్సై వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది, ప్రత్యేక పోలీసు బలగాలు వాహనాల తనిఖీ చేపట్టారు. జక్రాన్‌పల్లి మండలకేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని జాతీయ రహదారులపై పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టినట్లు ఎంపీవో యూసుఫ్‌ఖాన్ తెలిపారు.

సత్యశోధక్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

సిరికొండ, నవంబర్ 6 : మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. 53 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ నర్సయ్య బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.